
మెయిన్‌లో...

బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 21 జూన్, 2024 | పేజీలు : 04

# ఇటుక బట్టి సూరులకు ఎదురు లేదు

## ఏళ్ల తరబడి వ్యాపారం
## చర్యలు తీసుకోని అధికారులు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** ఇటుకకి పెట్టుబడికి నాలుగాంతలా లాభాలు గడిస్తున్న ఇటుక బట్టీల వ్యాపారులు. ఎలాంటి పన్నులూ చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. మండలంలో ఆయా గ్రామాల్లో గృహ నిర్మాణ పనులు ఊపందుకోవడంతో ఇటుక బట్టీల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. బట్టీల ఏర్పాటుపై ఎలాంటి నియంత్రణా లేకపోవడంతో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్రధానంగా మారుమూల గ్రామాల్లో ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్నా అధికారులకు పట్టడం లేదు. వర్ధన్నపేట మున్సిపల్ పరిసరాల ప్రాంతంలో, బండౌత్తపురం గ్రామంలో, హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పూనెల్లి క్రాస్ వద్ద ఇటుక బట్టీలను ఏర్పాటు చేసి దందా కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క దానికీ అధికారిక అనుమతులు మాత్రం లేవు. బట్టీలు వెదజల్లే కాలుష్యం, బూడిద దుమ్మూ ధూళితో బట్టీల సమీపంలో ఉన్న పంట దిగుబడులపై ప్రభావం పడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటుక బట్టీలను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ, మైనింగ్ అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసే బట్టీలకు పంచాయతీ తీర్మానం కూడా తప్పని సరిగా ఉండాలి. కాలుష్య నియంత్రణ అధికారి అనుమతులు కూడా తీసుకోవాలి. ఇవేమీ పట్టించుకోకుండానే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించవచ్చనే ఉద్దేశంతో పోటీ పడి మరికొందరు వ్యాపారులు ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలోని , చెరువులు, కాల్వలకు సమీపంలో, మండల శివారులో, వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి ప్రక్కనే బట్టీలను ఏర్పాటు చేస్తూ విలువైన వనరులను కొల్లగొట్టేస్తున్నారు. ఇటుకల తయారీకి అనువైన మట్టిని ఇష్టారాజ్యంగా తవ్వేస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీని ఎగనామం పెడుతు రూ.లక్షల ఆదాయాన్ని వెనకేసుకుంటున్నారు.పొగ కాలుష్యంతో రోడ్డు ప్రమాదాలు జరిగిన సంగతి విదితమే ఇటుక బట్టీల నుండి వెలువడే పొగ కాలుష్యంతో గతంలో చాలామందికి ప్రమాదాలు జరిగాయి. ఈ బట్టీలు రహదారి ప్రక్కన ఉండటమే ప్రధాన కారణం. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.అధికారుల కనుసన్నల్లోనే..రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునేందుకు నిరంతరంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తోంది. కానీ కొందరు ఇటుక బట్టీల వ్యాపారులు అధికారుల కనుసన్నల్లోనే యథేచ్ఛగా ఉచిత విద్యుత్‌ను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇటుక బట్టీల వ్యాపారం చేసే యజమానులు విద్యుత్ శాఖ నుంచి ప్రత్యేక అనుమతులు పొందిన తర్వాతనే విద్యుత్‌ను వాడుకోవాల్సి ఉంటుంది. అలాకాక స్థానికంగా విధులు నిర్వహించే విద్యుత్ శాఖ సిబ్బందికి మామూళ్లతో ఎర వేస్తూ ఉచిత విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. దీంతో విద్యుత్ శాఖ కూడా రూ.లక్షల్లో ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తోంది. క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ విద్యుత్ వాడకానికి అడ్డూ అదుపూ లేకుండా పోతోందన్న విమర్శలున్నాయి.కొంతమంది రైతులు ఇటుక బట్టీల యజమానులకు సాగు భూములను లీజుకు ఇవ్వడంతో వ్యవసాయ మోటార్ల నుంచే ఇటుక బట్టీలకు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. వలస కూలీలతో నిబంధనలకు విరుద్ధంగా వెట్టిచాకిరీ చేయిస్తున్నా కార్మిక శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. కొన్ని చోట్ల బాల కార్మికులు కూడా ఇటుక బట్టీల్లో కార్మికులుగా మారి పని చేస్తున్నారు. మండలంలో దాదాపుగా 10 వరకు ఇటుక బట్టీలు ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా మైనింగ్ శాఖ అనుమతులు తీసుకుంటే రూ.లక్షల్లో ఆదాయం ప్రభుత్వానికి వచ్చే అవకాశం ఉంది, కానీ ఏ ఒక్కరు కూడా నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా నడుపుతున్నారు. రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు ధ్రువీకరించిన వారికే అనుమతులు ఇస్తామని, ఇటుక బట్టీల నిర్వహణకు అనుమతులు తీసుకోవాలని చెప్పినా అవన్నీ మాటల్లోనే మిగిలిపోతున్నాయి ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, బాలికల్లో రక్తహీనత పోవాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని,సంవత్సరంలో రెండు సార్లు నులి పురుగులు ఆల్బేన్డ్ జోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు. సూచించారు. అమ్మాయిలు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గురువారం సంగారెడ్డి కేంద్రం కింది బజార్లో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యాక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పిల్లకునులిపురుగులు (ఆల్బెన్డ్ జోల్ ) మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నులి పురుగుల వల్ల రక్తహీనత ,బలహీనత ఆకలి మందిగించడం, కడుపు నొప్పి శారీరకంగా ,మానసికంగా ఎదగకపోవడం వంటి సమస్యలు ఏర్పడతాయన్నారు. దీని ద్వారా చదువులో వెనుకబడతారని భవిషత్ పాడవుతుందని తెలిపారు. పిల్లలు బాగా చదవాలంటే ఆరోగ్యంగా ఉండాలన్నారు. చాలా మంది బాలికల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని ఈ సమస్యను అధికమించాలంటే మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. తద్వారా రక్తహీనతను అధిక మించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు సంవత్సరంలో రెండు సార్లు అల్బెన్డ జోల్ మాత్రలు తప్పకుండావేసుకోవలన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాలకు వయస్సు గల పిల్లలందరూ ఈ మాత్రలు వేసుకోవలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తి గత శుభ్రత పాటించాలని చేతులు శుభ్రత ఎలా చేసుకోవాలని అనే దానిపై పిల్లలకు అవగాహన కల్పించారు. అమ్మాయిలు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్ కే కో ఆర్డినేటర్ డిఐఓ డాక్టర్ శశాంక్ దేశ్పాండే, జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు డాక్టర్ శశాంక్ పాఠశాల ప్రిన్సిపల్ రోజా శ్రీరామ్, సుధాకర్ ఆశా కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలి




## కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు తప్పని సరిగా 0–19 సంవత్సరాల వయస్సు వారికి ఆల్బెండ జోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూరు మండల పరిషత్ సెకండరీ, ప్రాథమిక పాఠశాలల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరు నెలలకు ఒక సారి నులిపురుగుల నిర్మూలనకు 019 వయసున్న పిల్లలకు మాత్రలు వేయు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అల్బెండజోల్ మాత్రలను అంగన్వాడీ, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు మాత్రలు ఉచితంగా పంపిణీ చేసి నులిపురుగుల సంక్రమణను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల లోపు గల సుమారు 65 వేల మంది పిల్లలకు ఉచితంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తల్లి దండ్రులు తప్పనిసరిగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరు కృషి చేయాలని పిల్లల ఉజ్వల భవిష్యత్ అందించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఉప వైద్యాధికారి డా॥ కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డా పవన్ కుమార్, ఎంపిపి రజిత, ఎంపిటిసి సుదర్శనమ్మ, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మరెడ్డి పాల్గొన్నారు.

# రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రమాదశాత్తు ఓ వ్యక్తి రైలు కింద జారి పడి మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యశ్వంత్‌పూర్‌గోరక్‌పూర్ ఎక్స్‌ప్రెస్ నుండి ప్రమాదవశాత్తు మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్లో గుర్తు తెలియని వ్యక్తి కింద పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతుని వయసు సుమారు 30 సంవత్సరాలు ఉంటుందని వారు తెలిపారు. మృతుని కుడి చేయి మీద శామన్‌లాల్ అని చుక్క బొట్టు ఉందని, చాతిపైన కుడి వైపు పుట్టుమచ్చ, మృతుడు ముస్లీం మతానికి చెందిన వ్యక్తిగా ఉన్నాడని జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ రమణారెడ్డి, కానిస్టేబుల్ నరేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని ఆచూకి తెలిపిన వారు ఎవరైనా ఉంటే వివరాల కోసం 81217 03798, 90101 00953 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియ న్ (ఏఐటియుసి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మ హాముత్తారం మండల నూతన కమిటీ ని మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ మహాసభలల్లో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ హాజరయ్యారు. ఈ మహాసభల అనంతరం మండల నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ కమిటీని ప్రకటించడం జరిగింది. మండల అధ్యక్షురాలుగా బెల్లం కొండ స్వప్న, కార్యదర్శి మాదాటి పద్మ, ఉపాధ్యక్షురాలు కుదారం రామక్క కురుసం లత, సహాయ కార్యదర్శి ఓదెల ఉమాదేవి, బంధం యశోద, కోశాధికారి పరుషవెని మౌనిక, కమిటీ సభ్యులుగా పెద్దల సారక్క, చంగోన అజ్మీర, తమ్ముడి చంద్రక్క, పాయం సత్యమ్మ, మోడం సత్యక్క లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొరిమి సుగుణ మాట్లాడుతూ మండలంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలను పరిష్కరించే విధంగా ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు.

# అంగన్‌వాడీలో బడిబాట కార్యక్రమం



**ప్రజాపక్షం/కాటారం :** మంలంలోని దామరకుంట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగామన కల్పించారు.అనంతరం అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ మూడు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని విద్య,ఆటపాటలతో పాటు పోశకాహారం అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవవాన్ని పురస్కరించుకుని అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గంగాధర్,ఏఎన్ఎం పద్మ,అంగన్వాడీ టీచర్లు త్రివేణి, కౌసల్య, సంధ్యారాణి, వసంత, శైలజ, కారోబార్ ఎనగంటి తిరుపతి రెడ్డి,రమేష్ పాల్గొన్నారు.

# బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## సిపిఐ మండల కార్యదర్శి గడ్డ మీది శంకరయ్య



**ప్రజాపక్షం/వేలేరు :** నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేసి వైద్యవిద్య ప్రవేశ పరీక్షను రాష్ట్రాలకు అప్పగించి నీట్ పేపర్ లీకేజి ఘటనపై ప్రత్యేక జ్యూడిషియల్ విచారణ జరిపించి లీకేజికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ వేలేరు మండలకార్యదర్శి గడ్డమీది శంకరయ్య డిమాండ్‌చేశారు గురువారం వేలేరు మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హెచ్ కోమి కి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు మే 5 న దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షను రాయగా జూన్ 4న విడుదలైన నీట్ పరీక్ష ఫలితాలలో హర్యానా లోని ఓపరీక్షా కేంద్రంలో 67 మంది విధ్యార్థలుకు 720 కి 720 మార్కులు రావడంలో పలు అనుమాలకు తావిస్తోంది .ఈనీట్ పరీక్షకు ఒక రోజు ముందే పేపర్ లీకైందోమోనని ఇందుకు బిహార్ కుచెందిన ముఠా లక్షలాది రూపాయలు వసూలు చేసినట్టు అనుమానాలు వ్యక్తం మవుతున్నందున నీట్ పరీక్ష లీకేజికి బాధ్యులైన వారిపై కేంద్రప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడమేకాకుండా మోడి ప్రభుత్వమే బాధ్యత వహించి వైద్యవిధ్య ప్రవేష పరీక్షను రాష్ట్రాలకే అప్పగించి విధ్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకూడదని కోరారు కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గడ్డమీది శంకరయ్య,ఎఐటియూసి జిల్లాకమిటి సభ్యుడు మేకల శంకరయ్య,సిపిఐ నయకుడు గొల్లెన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యానికి ఎంతో మేలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** యోగాతో ఆరోగ్యానికి ఎంతో మేలు అని డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ భాగీరత అన్నారు.అంతర్జాయ యోగా దినోత్సవం సందర్భంగా వారు హన్మకొండ బాల సముద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ నిపుణులు సూచించి అంశాలతో కూడిన పోస్టర్‌ను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో వారు విడుదల చేశారు.అనంతరం డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తుందని, శారీరకంగా, మానసికంగా భావోద్వేగ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో యోగా ఉపయోగపడుతుందని చెప్పారు. డాక్టర్ శ్రవన్ మాట్లాడుతూ మధఉమేహం వంటి దీర్ఘకాళిక వ్యాదులను యోగా ద్వారా అదుపులో ఉ,చడానికి, బరువు నిర్వహణలో, ఎండోక్రైన్ సమస్యలను పరిష్కరించడంలో సహాయ పడుతుందని అన్నారు. యోగాను శారీరక వ్యాయామంగానే కాకుండా సమగ్ర ఆరోగ్యాన్ని కాపాడుకునే సాధనంగా వాడుకోవాలని, రోజువారి జీవితంలో అనుసరించాలని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో యోగా గురువులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** చిల్పూరు మండలంలోని శ్రీపతిపల్లి గ్రామ పేద రైతుల భూముల సమస్యను పరిష్కరించాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్యకు రైతులు విన్నపించారు. గురువారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యను బాధితులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యలకు వివరించారు. సమస్యపై వెంటనే స్పందించిన కడియం రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఫోర్జరీ సంతకాలు చేసి అక్రమ పట్టాలు చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని పేద రైతులకు న్యాయం చేయాలని ఆదేశించారు. అనంతరం రైతులతో మాట్లాడి త్వరలోనే మీ భూమి మీకు ఇప్పించి న్యాయం చేస్తానని, ఎలాంటి ఆందోళన చెందవద్దని కడియం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు మాలోతు రాజు, శ్రీపతిపల్లి గ్రామస్థులు రంగు రమేశ్‌గౌడ్, పోలబోయిన నరేశ్, పిట్టల బాలకృష్ణ, మోతె మహేష్, రైతులు చేరాల పోషయ్య, నీల సాయవ్వ, నీల కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** విధుల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు ఆకుల వారి ఘనపురం, చిన్న బోయినపల్లి, మల్యాల, ఏటూరు నాగారం అశ్రమ పాఠశాలలను గురువారం ఆకస్మాత్తుగా సందర్శించారు. క్షుణ్ణంగా పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. హాస్టల్లో నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏవో దామోదర్ రఘు స్వామి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీలత తదితరులు ఉన్నారు.

# నెక్కొండ మార్కెట్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రావుల



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా గురువారం రావుల హరీష్‌రెడ్డి చార్జ్ తీసుకున్నారు. హరీష్‌రెడ్డితో పాటు వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులు చార్జి తీసుకున్నారు. ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి అమెరియా పర్యటన ముగించుకొని రాగానే ప్రమాణ స్వీకారోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులు నిర్వహించాయని టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్‌రెడ్డి తెలిపారు. చార్జీ తీసుకున్న వారిలో చైర్మన్‌గా రావుల హరీష్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా ఎడ్ల నరేష్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులుగా ట్రేడర్స్ నుండి దొడ్డ విజయ్, తాలూరి నరసింహస్వామి, డైరెక్టర్లుగా రావుల మహిపాల్‌రెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, కొత్తపల్లి రత్నం, బొమ్మెరబోయిన రమేష్, కందిక సుమలత, మహమ్మద్ ఖలీల్, కురుసోత్ నైజాం, మామిండ్ల మల్లారెడ్డిలు ఉన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కుసుమ చెన్న కేశవులు, ఓబిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న, రావుల నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ భూసార పరీక్షలు చేసుకోవాలి



**ప్రజాపక్షం/దామెర:** రైతులందరూ భూసార పరీక్షలు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రవీందర్ సింగ్ అన్నారు. గురువారం మండలంలో 3487 మట్టి నమూనాలు ఈ సంవత్సరం వ్య వసాయ శాఖ ద్వారా రైతులకు ఉచితంగా చేస్తారన్నారు. దీని కో సం మండలంలోని ఏఈఓలు గ్రామాల వారీగా 5 ఎకరాలకు ఒక మట్టి నమూనా చొప్పున సేకరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఊరుగొండ, సీతారాంపురం గ్రామాల్లో ఏఓ ప్రారంభించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రవీందర్, నలుగురు ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# ఆలయ షెడ్డు నిర్మాణానికి రూ.1లక్ష విరాళం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రామాంతపూర్ గణేష్ నగర్ శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం ముందు రూ.1లక్ష విలువ చేసే రేకుల షెడ్డు నిర్మాణానికి దాత జయశంకర్ సార్ సేవ సమితి చైర్మన్ కొత్తపల్లి సతీష్‌కుమార్ ముందుకు వచ్చి ఆయన దైవభక్తిని చాటుకున్నారు. అనంతరం ఆయన రేకుల షెడ్ నిర్మాణానికి సరిపడా డబ్బులను ఆలయ నిర్వాహకులకు అందజేయడం జరిగింది. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సతీష్‌కుమార్‌ను ఆశీర్వదించారు. తదనంతరం ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ విషయం తెలపగానే ముందుకు వచ్చి సహకారం అందించిన సతీష్‌కు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర సహకారంతో రూ.70లక్షల నిధులు మంజూరవగా మండలంలోని రెడ్డిపురంలో స్థానిక జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి సీసీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పాలనను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి నరసింహులు (శివ), కాంగ్రెస్‌పార్టీ యూత్ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, ఎంపీటీసీ రజిత ఉపేందర్, మాజీ సర్పంచ్ సుగుణ, దూసరి గణపతి, జిల్లా బీసీ సెల్ చైర్మన్ లోక్కుట్ల ప్రవీణ్, వంగ నాగరాజు, బిట్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కడియం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని బానాజీపేట గ్రామానికి చెందిన గొరిగె బిక్షపతి మృతిచెందగా గురువారం స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన చెరుకు గౌరయ్య, కన్నా సుధాకర్‌లు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా వారి స్వగృహాలకు వెళ్లి మృతిచెందిన గౌరయ్య, సుధాకర్ చిత్రపటాలకు కడియం పూలమాలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ఆయన వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ బొల్లం మణికంఠ (అజయ్), కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మారుజోడు రాంబాబు, గాదె మహేందర్‌రెడ్డి, మండల నాయకులు కోళ్ల రవిగౌడ్, తోటకూరి రమేష్, మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, ఏదునూరి గట్టేశం, నామాల బుచ్చయ్యలున్నారు.

# నులి పురుగులను నిర్మూలిద్దాం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/గణపురం :** ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు తప్పని సరిగా 0–19 సంవత్సరాల వయస్సు వరకు నులి పురుగు నివారణ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గణపురం మండలం లోని చెల్పూరు మండల పరిషత్ సెకండరీ,ప్రాథమిక పాఠశాలల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరు నెలలకు ఒక సారి నులిపురుగుల నిర్మూలనకు 0–19 వయసున్న పిల్లలకు మాత్రలు వేయు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. అల్బెండజోల్ మాత్రలను అంగన్వాడీ,అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు మాత్రలు ఉచితంగా పంపిణీ జరుగుతుందని తెలిపారు.



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** నులి పురుగుల నిర్మూలనతో రక్తహీనత, ఆరోగ్య సమస్యలు దూరమై పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రెహమాన్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి జక్కుల అనిత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రహమాన్ మాట్లాడుతూ చిన్న పిల్లలతో పాటు యువత అనారోగ్యానికి కారణమవుతున్న నులి పురుగులను నివారించడానికి ఏటా రెండుసార్లు జాతీయ నులి పురుగుల దినంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగ రవీందర్, ఎంఆర్ఓ ప్రవీణ్ కుమార్, ఎంపిడిఒ వీరేశం, డాక్టర్ రూబీనా, కెఎస్ఎన్ స్వామి, స్వరూప, శ్యామల, ఉపాధ్యాయులు శ్రీకాంత్, ప్రదీప్, సుధారాణి, ఎల్లయ్య, రామకృష్ణారెడ్డి, మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** విద్యార్థుల్లో నట్టల నివారణ కోసం తప్పనిసరిగా నట్టల గోలీలు వేసుకోవాలని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. గురువారం స్థానిక జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఎంపీపీ రడపాక సుదర్శన్ నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇల్లందుల స్రవంతి మొగిలి, తహశీల్దార్ ఆంజనేయులు, డా. విష్ణు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** నులి పురుగుల నిర్మూలన మాత్రలు చిన్నారుల్లో రక్తహీనతను నియంత్రిస్తుందని డాక్టర్ లత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లత మాట్లాడుతూ 119 సంవత్సరాల వయసు గల పిల్లలందరు నులి పురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రల (ఆల్బెండజోల్)ను వేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఉమాదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణ సుస్మితతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అథిథులుగా పాల్గొన్న ఎంపిపి రాణీ బాయి,జడ్పిటీసి గుడాల అరుణ తో కలిసి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు దీప్తి, రవి, హెల్త్ సూపర్వైజర్ సమ్ము,హెల్త్ అసిస్టెంట్ అడప రమణయ్య,ఏఎన్ఎం హేమలత,వెంకటమ్మ,ఉపాధ్యాయులు మధు, శ్రీనివాస్, పాష, పూర్ణిమ, సరిత పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తొర్రూరు :** మహబబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వివిద మండలాలలోని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే నులి పురుగుల నివారణ మందులను గురువారం పంపిణి చేశారు. తొర్రూరు మండలంలోని అరిపిరాల ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వర్‌రావు ఆద్వర్యంలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ (ఆల్బెండజోల్) మందు పంపిణి చేశారు. ఈసందర్బంగా హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ద పెడుతారని, తరచూ అనారోగ్యానికి గురైతే చదువులో వెనుకబడిపోతారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఏ–టూరు నాగారం :** నులి పురుగుల నివారణకు అందరూ సహకరించాలని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ వైద్యురాలు వజ్జ అనుష తెలిపారు. నులిపురుగుల నివారణలో భాగంగా గురువారం వైద్యురాలు మండల కేంద్రంలోని తీగల వాయి ఒకటి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులను పరీక్షించారు. అందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఇరుస వడ్ల సరోజ ఆశా కార్యకర్త వినోద ఆయా రోజా చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రాయపర్తి :** నులి పురుగులను సమూలంగా నిర్మూలించి మండలంలోని వాటి జాడ లేకుండా చేయాలని అడిషనల్ డి ఎం హెచ్ ఓ సుధీర్ సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవ సందర్భంగా విద్యార్దులకు నులి పురుగుల నివారణ మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ ఇన్చార్జ్ డాక్టర్ ఎం సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి, ఏఎన్ఎం జయలలిత, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నర్సంపేట :** జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా గురువారం నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట అంగన్‌వాడీ సెంటర్‌లో డీ వార్మింగ్ మాత్రల విద్యార్థులకు వేశారు. 56మంది అబ్బాయిలు, 64మంది అమ్మాయిలు మొత్తం 120మందికి విద్యార్థులకు పంపిణీ చేసినట్లు అంగన్‌వాడీ టీచర్ నల్లా భారతి తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్ గౌసియా, ఆయా కార్యకర్తలు రాజమణి, సునీత, శ్రీరామోజు మురలీ, తల్లులు అనిత, మౌనిక, సింధు, రమ్య, శ్రావణి, స్పందన, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు, నత్తి మల్లేష్ ముదిరాజ్, ఎంపీటీసీ నత్తి లావణ్య ముదిరాజ్ ల ఆధ్వర్యంలో హెచ్ఎం వెంకటస్వామి తో కలసి వైద్యాధికారులు గురువారం విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు తినిపించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగులు సోకినప్పుడు ఏర్పడే ఇబ్బందులు,లక్షణాలు అవి రాకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి 6నెలలకు ఒక్కసారి అల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్ర తీసుకోవాలని కోరారు.1వ సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు ప్రతి ఒక్కరూ ఈ మాత్రం వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,ఏఎన్ఎం వరలక్ష్మి,ఆశ వర్కర్ల స్వర్ణలత,లక్ష్మి,సుజాత తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నర్సా–పూర్ :** నర్సాపూర్ పట్టణంలో నూలి పురుగు అల్బెండ జొల్.టాబ్లెట్. జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు నత్తల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు అన్ని పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల మందులు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ విజయనిర్మల, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, నాయకులు సత్యం గౌడ్, శేఖర్, కౌన్సిలర్లు రామచందర్, ఆంజనేయులు గౌడ్, నాగరాజు గౌడ్ తదితరులున్నారు.



**ప్రజాపక్షం/ సదాశివపేట :** సదాశివ పేట మండల పరిధి లోని ఆత్మకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సదాశిపేట మండల విద్యాధికారి శంకర్ ఆద్వర్యంలో విద్యార్థులందరికి నులి పురుగులకు సంబందించినటువంటి ఆల్పెండజోల్ టాబ్లెట్స్ ను ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం అందజేయడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి కూడా తప్పని సరిగా ఈ మాత్ర వేసుకోవడం వల్ల కడుపులో గల నులిపురుగుల బారిన పడకుండా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటానికి ఈ మాత్ర ఉపయోగపడుతుందని సధాశివపేట మండల విద్యాధికారి శంకర్ అన్నారు. ఈ కార్యాక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు ఆత్మకూరు వైద్య బృందం ఎఎన్ఎం స్వరూప ,ఆశ,వర్కర్లు శశికళ సీఆర్పీ లు విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** పిల్లల్లో నులి పురుగులను నివారించడం మనందరి బాధ్యత అని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సిబ్బందితో కలిసి ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కడుపులో నులి పురుగులతో పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వారి శారీరక, మానసిక ఎదుగులపై నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఈ నేపథ్యంలో నులి పురుగులను నిర్మూలించడమే లక్ష్యంగా వైద్యారోగ్యశాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని 1 నుండి 19 సంవత్సరాలలోపు ఉండే చిన్నారులు, యువతకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నామన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలల్లో ఉండే విద్యార్థులకు మాత్రమే తీసుకొని వారికి ఈ నెల 27న మాప్‌అప్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి వైద్య సిబ్బంది అందజేస్తారన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ సదానందం, పిహెచ్ఎన్ఓ శోభ, ఏఎన్ఎం కనకలక్ష్మి , ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల వ్యాప్తంగా గురువారం అన్ని గ్రామాలలోని నులి పురుగు నివారణ కోసం ప్రభుత్వ ప్రైవేట్,పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను అందించారు. ఈమేరకు నందిగామ,చల్మెడ, నిజాంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశామన్నారు. నులి పురుగు నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ మహమ్మద్ అరిఫ్ ఉస్సేన్, ఏఎన్ఎం బాలమణి,అంజలి, ఆశ వర్కర్ బండారి లక్ష్మి, కొమ్మట బాలమణి,గౌరీ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను పురస్కరించుకోని గురువారం మండలంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేశారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సత్య ప్రకాశ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిపి అధ్యక్షులు బాలేషం గౌడ్ మోడల్ పాఠశాల, సెంట్ విన్‌సెంట్ , కస్తూరిభా పాఠశాలలతో పాటు ఆయా పాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెల్వరాజు, ఎంపిడిఒ యాదగిరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీని అమలు ఏదీ?



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండలంలోని తిగుల్‌లో గత అక్టోబర్ మాసంలో బతుకమ్మ ఘాట్‌లను శుభ్రం చేస్తున్న క్రమంలో చెరువులో నీట మునిగి మృతి చెందిన ముగ్గురు పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం పరంగా ఆదుకుంటుంటామని ఇచ్చిన హామీ ఏమైందని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ ప్రశ్నించారు. గురువారం తిగుల్ గ్రామంలో ముగ్గురి కుటుంబాల సభ్యులను కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత అక్టోబర్ మాసంలో ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం హరీష్‌రావు ఆదేశాల మేరకు ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మృతి చెందిన పారిశుధ్య కార్మికులు యాదమ్మ, భారతమ్మ, బాబు కుటుంబాలకు రెండుపడకల గదుల ఇళ్లతో పాటు వారి పిల్లల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అప్పుడు హామీలిచ్చిన నాయకులు ఇప్పటి వరకు ఆ కుటుంబాల వైపు చూడకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం మారినందున ఆ సంఘటనపై అధికారులు ఇప్పటి ప్రభుత్వానికి గుర్తుజేసి సంబంధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి జేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏగొండస్వామి, రాష్ట్ర నాయకులు కనకప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ



**ప్రజాపక్షం/ కొండాపూర్ :** కేజీబీవీ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్ పంఫిణి చేశారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను గురువారం రోజు కొండాపూర్ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి, ఎంఈఓ భీమ్ సింగ్‌లు సందర్శించి పాఠశాలలోని వంట గదిని ,కంప్యూటర్ గదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థినలకు యూనిఫామ్స్ ,,పాఠ్యపుస్తకాలు పంఫిణి చేసారు.

## రోడ్లపై వ్యర్ధ పదార్థాలను వెయొద్దు : ఎస్ఐ

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** రోడ్లపై చెత్త చెదారం వ్యర్థ పదార్థాలు పడవేయకూడదని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఏటూరు నాగారం ఎస్‌హెచ్ ఓ ఎస్కె తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని రాణి రుద్రమదేవి కూరగాయల మార్కెట్ ఆవరణలో గురువారం కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కూరగాయల మార్కెట్లో వ్యాపారస్తులు చెత్త చెదారం. కుళ్లిన కూరగాయలు రోడ్డుపై ఇష్టం వచ్చినట్లు పడి వేయడంతో ప్రధాన రహదారి పై వ్యర్థ పదార్థాలు దుర్వాసన వెదజల్లుతూ రోడ్డు మొత్తం అపరిశుభ్రంగా ఉండడంతో కూరగాయల మార్కెట్ కు వచ్చే ప్రజలు అనారోగ్యాలకు గురి అవుతారని, రోడ్డుపై నడిచే ప్రజలు వర్షాకాలం కావడంతో రహదారి బురద మయంగా మారి జారి కింద పడిపోయే ప్రమాదం ఉందని సూచించారు. వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు తమ షాపుల వద్ద చెత్త కుండీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ వారి వాహనం వచ్చినప్పుడు అందులో పడవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు సుధాకర్. గోపి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తప్పనిసరిగా మాత్రలు వేయించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థి విద్యార్థులకు తప్పనిసరిగా మాత్రలు వేయించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అన్నారు. వరంగల్ పట్టణంలోని ఖిలా వరంగల్‌కు చెందిన ప్రభత్వ అరెల్లి బుచ్చయ్య హైస్కూల్‌లో విద్యార్థులకు నులిపురుగు నిర్మూలన మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో చేపట్టగా జిల్లా కలెక్టర్ సత్యశారదదేవి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు మాత్రలను గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1, 90,718 మంది ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలందరికి డి వార్మింగ్ మాత్రలను ఇవ్వడానికి జిల్లాలో ప్రతి అంగన్‌వాడీ సెంటర్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలందు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ వెంకటరమణ, వరంగల్ అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరిశురాములు, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పోరేటర్ బైరవైన ఉమాదేవి, జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ హైమావతి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్, స్థానిక వైద్యాధికారి నరేష్, డిప్యూటీ డిమోఅనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులకు ఆశ్రయమివ్వొద్దు

### ములుగు జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** పట్టణాలకు దూరంగా దట్టమైన అడవిలో ఉంటూ కనీస వసతులైన విద్యుత్ లేకుండా జీవనం కొనసాగిస్తున్న గుత్తి గుంపు ప్రజల సమస్యలు తెలుసుకునే దిశగా జిల్లా ఎస్‌పి గురువారం పస్రా పరిధిలో గల బూడిదగడ్డ గుత్తికోయ గుంపును సందర్శించారు. బూడిదగడ్డ ప్రజలతో మాట్లాడిన ఎస్‌పి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోగా వారు ప్రధానంగా త్రాగునీటి సమస్య ఎదురుకుంటున్నట్లు ఎస్‌పి తెలియజేయగా త్రాగునీటి సమస్య తీర్చేలాగున వెంటనే చర్యలు చేపడుతానని అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం అసాంఘిక శక్తులు గుత్తికోయ గుడాల అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి బలి చేస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించి అసాంఘిక శక్తులకు ఎవరు కూడా ఆశ్రయం ఇవ్వొద్దని కొత్త వ్యక్తులు తమ గూడాలకు వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాల్సిందిగా కోరారు. అనంతరం పిల్లలకు చాక్లెట్ బిస్కెట్స్ పంచిపెట్టారు. పిల్లలకు ఆన్‌లైన్‌లో టివిలు ఏర్పాటు చేసి చదువుకునే దిశగా ఏర్పాట్లపై పరిశీలిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ములుగు రవీందర్, ఎస్ఐ పస్రా కమలాకర్, ఆర్ఎస్ఐ రాకేష్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## గొప్ప ప్రతిభావంతుడు కలెక్టర్ రాహుల్ రాజ్

### టిఎన్‌జిఒ మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** గొప్ప ప్రతిభావంతుడు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అని టిఎన్‌జిఓ మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ప్రశంసించారు. గురువారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయన స్వయంగా రచించినటువంటి గే యాన్ని అకలింపు చేసుకున్న విద్యార్థులందరూ రెట్టింపు ఉత్సాహంతో బడిబాట వైపు పయనించసాగారాని, మెదక్ జిల్లాకు సంబంధించిన చారిత్రక కట్టడాలను, విద్యార్థుల ఆటపాటలను అలరించే చిన్నారుల మధుర స్మృతులను పొందుపరచిన దృశ్య మాలికలు అందరిని ఆకట్టుకున్నాయని అందుకు అన్ని వర్గాల ఉద్యోగుల పక్షాన కలెక్టర్కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, కోశాధికారి మాణిక్యాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు మంగ మనోహర్, ఎండి ఫజలుద్దీన్, సంయుక్త కార్యదర్శులు పోతురాజు శంకర్, పంపరి శివాజీ, మెదక్ నర్సాపూర్ యూనిట్ల అధ్యక్షులు ఆరేళ్ల రామా గౌడ్, కే శేషాచారి, వసతి గృహ సంక్షేమ శాఖ జిల్లా కార్యదర్శి శేఖర్, సహాధ్యక్షులు ప్రణయ్, ఉద్యోగులు నవీన్, సత్యనారాయణ, మహేందర్, యాదయ్య, పాల్గొన్నారు.

## మా భూమి మాకు దక్కేంతవరకు పోరాటం చేస్తాం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సర్వే నెం.824లో గల 6 ఎకరాల భూమి బీడీ కార్మికులందరూ కలిసి 35 సంవత్సరాల క్రితం కొనుగోలు చేయడం జరిగిందని అట్టి భూమి ని ఒకరికి 2 గంటలు చొప్పున కొలతలు లేకుండా మొత్తం 6 ఎకరాల భూమిని బీడీ కార్మికులు సొంత డబ్బులతో కొనుగోలు చేశామన్నారు.అట్టి భూమి లో బీడీ కార్మికులకు ఇల్లు మంజూరు అయినాయి. అందుకు కొంతమంది ఆ స్థలంలో 60 గజాలు చొప్పున ఇండ్ల నిర్మాణం చేసుకున్నారు. మరికొంతమంది ఎలాంటి నిర్మాణం చేయలేదు. వారి వారి కుటుంబాల అవసరాల రీత్యా కట్టిన ఇళ్లను మాత్రమే వేరే వారికి విక్రయించడం జరిగింది. ఇల్లు నిర్మాణాన్ని మాత్రం అమ్మడం జరిగింది కానీ ఇంటి చుట్టు ఉన్న కాలు స్థలాలు అమ్మలేదని ఆ కాలి స్థలాలు అక్రమంగా పాతిన హద్దులను మేమే తొలగించామన్నారు. మా ఖాళీ స్థలం భూమి మాకే వర్తించే విధంగా చూడాలని ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కాలి స్థలాలను అన్యాక్రాంతం చేసి ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని లేనియెడల కలెక్టర్ కార్యాలయం వెళతామని అన్నారు. ఏదైనా ఈ స్థలానికి సంబంధించి క్రయవిక్రయాలు జరిగితే బీడీ కార్మికుల నిర్ణయం మేరకు రిజిస్ట్రేషన్ జరగాలని తాహసిల్దార్ సురేష్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై తహసిల్దార్ ను వివరణ కోరగా రేపటి రోజు ఆర్ఐ సర్వేలను గ్రామానికి అధికారులను పంపించి స్థలాన్ని సర్వే చేపట్టి అట్టి నివేదికను పై అధికారులకు పంపిస్తామన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామన్నారు. బీడీ కార్మిక మహిళలు కళావతి కౌసల్య లక్ష్మి నాగలక్ష్మి సిద్ధవ్వ రాజ్ బి కాసింబి తదితర బీడీ కార్మిక మహిళలు పాల్గొన్నారు.

## నీట్ లీకేజీ బాధితులను వెంటనే శిక్షించాలి

### సిపిఐ మండల కార్యదర్శి ఆరెల్లి రవి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మండల కేంద్రంలో నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ బాధ్యులను వెంటనే శిక్షించాలని వర్ధన్నపేటసిపిఐ మండల కార్యదర్శి ఆరెల్లి రవి గురువారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజీ కారణంగా లక్షలమంది విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. నీట్ పరీక్ష లీకేజీకి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దీనికి బాధ్యులైన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నీట్ పరీక్షను మళ్ళీ తిరిగి నిర్వహించాలాన్నారు. కేంద్రం నిర్వహించిన పరీక్ష వల్ల నీట్ పరీక్ష విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. నీట్ పరీక్షను రాష్ట్రాలకే అప్పగించాలని అన్నారు. ఈ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఛాంబర్‌ను ప్రారంభించిన ఎంఎల్‌ఏలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్నకు కేటాయించిన ఛాంబర్‌ను వరంగల్ పశ్చిమ ఎంఎల్‌ఏ నాయిని రాజేందర్‌రెడ్డి, ఎంఎల్ఏలు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏలు కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, 10వ డివిజన్ అధ్యక్షులు శోభనబోయిన కుమార్ యాదవ్, మంద రాకేష్, తోట శ్రీనివాస్, 10వ డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులిపురుగుల మాత్రల పంపిణీ



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... 1నుంచి 19 ఏండ్ల వారికి నులిపురుగు నిర్మూలన మాత్రలు వేయించుకోవాలని సూచించారు.

**బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ**

వెల్దుర్తికి చెందిన ముల్క శ్రీనివాస్ కాలేయం సమస్య బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి శ్రీనివాస్ నివసంకు వెళ్లి పరామర్శించారు. శ్రీనివాస్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎంతో చురుకుగా పాల్గొన్నాడని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అధైర్యా పడవద్దని శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే సూచించారు.

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**

మండల కేంద్రమైన వెల్దుర్తిలో శ్రీసాయి డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రారంభించారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని నిర్వహకుడు మైహిపాల్‌కు ఎమ్మెల్యే సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రమేష్‌గౌడ్, వెల్దుర్తి ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, సోసైటి చైర్మన్ అనంతరెడ్డి, పాల్గొన్నారు.

## చెరువు మట్టిని తీసుకోవడానికి పర్మిషన్ ఇవ్వండి

**ప్రజాపక్షం/కొహెడః** రైతులకు పంట పొలాలకు అవసరమైన ఊరు చెరువు మట్టిని తీసుకోవడానికి పర్మిషన్ ఇవ్వమని బిజెపి కొహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం అన్నారు.ఈ సందర్భంగా వేంకటేశం మాట్లాడుతూ మట్టిని తీసుకెళ్తే పట్టుకోవడానికి తహసిల్దార్ కి అధికారం ఉన్నప్పుడు మట్టి పర్మిషన్ ఇవ్వడం పై ఎందుకు ఉండకూడదు అన్నారు.మట్టిని రైతులు తీసుకునేందుకు తహసిల్దార్‌ను అడిగితే ఇరిగేషన్ ఈఈ దగ్గరకు వెళ్ళాలని, అక్కడికి వెళ్ళి అడుగుతే తహసిల్దార్ దగ్గరకు వెళ్ళి తీసుకోవాలని అన్నారన్నారు.పంట పొలాలకు బలం చేకూర్చే చెరువు మట్టిని రైతులు తీసుకొనేందుకు అనుమతులు లేని పరిస్థితి నేటి ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు.రైతుల అవసరాలను గుర్తించైన సంబంధిత అధికారులు మట్టిని తీసుకేళ్లేందుకు అనుమతులు తక్షణమే ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున రైతుపోరాటాలు ప్రోత్సహించిన వారు అధికారులే అవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు కెడికే కిష్టారెడ్డి, చిగురు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.